

# క్షణక్షణమొక నవరాగం

గొరుసు జగదీశ్వర రెడ్డి

మదన తాపమూ
అధికమాయెనూ మాటలేల
ఇక రమ్మనవే..." ఎప్పుడో విన్న రాజేశ్వరరావు, బాలసరస్వతిల 'తుమ్మెద' పాటని హాయిగా పాడుకుంటూ డాబా మీద పచార్లు చేస్తున్నాడు జగన్మోహన్.

అలా నడుస్తూనే డాబా చివరదాకా వచ్చి, క్రిందకి తొంగి చూశాడు.

హేమ వచ్చే సూచనలేవీ కనిపించలేదు.

"హుఁ..." గాఢంగా ఊపిరి పీల్చి వదిలాడు.

"ఛ. ఈ ఆడవాళ్లెప్పుడూ ఇంతే!" చిన్నగా గొణుక్కున్నాడు.

హేమా, జగన్మోహన్‌ల పెళ్లయి ఆనాటికి పది సంవత్సరాలు పూర్తి. ఈ దశమ వార్షికోత్సవాన్ని వెన్నెల రాత్రిలో ఇంటి డాబా మీద జరుపుకోవాలని, ఇరువురూ ఆ రాత్రి నాటి ఆ పాత మధురమైన అనుభవపు జ్ఞాపకాల తీపిని నెమరువేసుకుంటూ... దగ్గర్లో ఉన్న సముద్ర ఘోషని వింటూ గడపాలని అనుకున్నారు.

ఉదయం ఆఫీసుకి వెళ్లబోతూ హేమతో చెప్పాడు మెల్లగా.

"పరుపుల్ని ఎండబెట్టాలన్నట్టుగా మేడ మీదకి తీసుకెళ్లి అక్కడే వదిలేయ్. నేను సాయంకాలం వచ్చేప్పుడు పూలు తెస్తాను, ఎవ్వరికీ అనుమానం రాదు."

హేమ సిగ్గుతో ముడుచుకుపోతూ "పోదురూ..." అంది చిరుకోపాన్ని తెచ్చి పెట్టుకుని. అతను ఆఫీసుకి వెళ్లగానే పరుపుల్ని మేడ మీదకి తరలించింది.

జగన్మోహన్ చేతికున్న రిస్ట్ వాచీ కేసి చూశాడు.

రాత్రి పదకొండు దాటుతోంది. హేమ ఇంకా పైకి రానందుకు చిరాకేసింది.

"ఇంకా ఏం పనులున్నాయటా? పిల్లలూ, అమ్మా ఈపాటికి నిద్రపోయి ఉంటారు. వాష్‌బేసిన్‌లో గిన్నెలు శుభ్రం చేస్తూందేమో. ఈ మనిషితో ఇదే చిక్కు. శుభ్రం... శుభ్రం అంటూ కడిగిందే కడిగి, పామిందే పామి..." గట్టిగా కేకేయాలని అరవబోయి ఆగిపోయాడు అతను.

మరి కొద్దిసేపు నిరీక్షించాలనుకుని, చుట్టూ కలయచూశాడు ఒక్కసారి.

విశాఖపట్నం వెన్నెల్లో తడిసిపోతూ మెరిసిపోతోంది. సముద్రంపై వెన్నెల ఏటవాలుగా పడుతోంది. కెరటాల వంపులో వెన్నెల జారి ముక్కలవుతోంది. డాబా చివర్న పిట్టగోడని తగిలేట్టుగా వేసిన పరుపు, వెన్నెల్లో తెల్లగా మెరిసిపోతోంది. పైదాకా ఎదిగిన కొబ్బరి చెట్లూ డాబా చుట్టూతా కాపలా సైనికుల్లా ఉన్నాయి. కొబ్బరాకుల్లోంచి జాలువారే వెన్నెల మచ్చలు మచ్చలుగా పరుపుపైన తారట్లాడుతోంది.

పరుపు మీద చల్లిన మల్లెలు పూర్తిగా విచ్చుకొని ఉన్నాయి. గులాబి రెక్కల్ని, సంపెంగ రేకుల్ని అక్కడక్కడా చల్లాడు తను.

అతను వేసుకున్న తెల్లని లాల్చీకి అంటుకుపోయిన గంధపు వాసన వీచే గాల్లో తేలుతూ పరిమళాల్ని వెదజల్లుతోంది. ప్రకృతి మరింత రమణీయంగా కనిపించిం దతనికి.

రాత్రి గడిచిపోతున్నా... హేమ రావటం లేదు. ఎన్నో మాట్లాడాలనుకున్నాడు తను. అంతకుముందు రాత్రే ఈ రోజు ఎలా గడపాలో 'ప్లాన్' వేసుకున్నారు దంపతులిద్దరూ. ఈ పది సంవత్సరాల కాలంలో ఒకరిపై మరొకరికి ఎలాంటి భావం ఏర్పడిందో... వేర్వేరుగా ఇద్దరూ రాయాలనుకున్నారు. రాసి వాటినిపైన వెన్నెల్లో చదువుకోవాలనుకున్నారు.

'అబ్బ! హేమ ఇంకా రాదు. ఎందుకు చెప్మా?'

కిందకి వెళ్లాలనుకుని రెండు మూడు మెట్లు దిగిన అతను ఏదో గుర్తుకి వచ్చినట్లు మళ్లీ డాబా పైకి వచ్చి, విసురుగా పరుపు మీద వాలాడు.

"ఏం తనొకడికే కావాలా ఈ ఆనందం? ఈ వేడుక నా ఒక్కడికేనా? నేనెందుకు వెళ్లి పిలవాలి?" ఆలోచిస్తూ ఆకాశం కేసి చూస్తున్నాడు జగన్మోహన్.

క్షణాలు, నిముషాలు, గంటలు.. కాలం గడుస్తోంది.

అతనికి నిద్ర ముంచుకొస్తోంది. భోంచేసి వచ్చేప్పుడు చెవిలో "త్వరగా డాబా పైకి వచ్చేయ్" అని గుసగుసలాడే వచ్చాడతను.

ఒకవేళ హేమ బెట్టు చేస్తోంది కాబోలు. తనే వచ్చి తీసుకెళ్తాడు అనుకుంటుందేమో? ఈ ఆలోచన రాగానే కోపం వచ్చిందతనికి.

'చచ్చినా తను వెళ్లి బ్రతిమాలడు. అవసరం తనకు లేదా? కోరిక తన ఒక్కడికేనా?'

హేమ కోసం రాసిన కాగితాన్ని దిండు కింద నుంచి తీశాడు. కనురెప్పలు బరువుగా వాలిపోతున్నాయి. వాటిని బలవంతంగా విప్పుతూ వెన్నెల కాంతిలో తను రాసిన అక్షరాల్ని మరోసారి చదవసాగాడు.

"నా హేమా!

"ఈ పదేళ్లలో నీ సాహచర్యంలో ఎంత సౌఖ్యం అనుభవించానో!

"నిజంగా నేనెంత అదృష్టవంతుడినో కదా!

"మన తొలి రాత్రి... జీవితంలో మరచిపోగలనా... స్వర్గాన్ని నా చెంత నిలిపావు. అమరసుఖం అందించావు.

"పిల్లలు పుట్టాక నాకు దూరం అయ్యావనిపిస్తోంది.

"అసలు నీకు ఇద్దరు పిల్లలంటే ఎవరయినా నమ్ముతారా?

"ఇప్పటికీ నా కళ్లకి అప్సరసలా కనిపిస్తావు నువ్వు.

"ఈ రాత్రి మన మొదటి రేయిలా ఉండాలి మరి."

ఇక చదవాలనిపించలేదు అతనికి. కాగితాన్ని విసురుగా మడిచేసి దిండు కిందకి తోసేశాడు.

రేపట్నుంచి హేమతో మాట్లాడకూడదని నిర్ణయించుకున్నాడు. మంచుతో తడిసిన పరుపు చల్లగా అనిపించింది. కోరిక ఆవిరవగానే తనువుకి చలి వేసింది. కాళ్ల దగ్గరున్న రగ్గుని ముఖం దాకా కప్పుకుని కళ్లు మూసుకున్నాడు.

సముద్రం క్షణం విశ్రమించకుండా ఘోషిస్తోంది.

★ ★ ★

కళ్లల్లో ఎవరో నిప్పు రవ్వల్ని పోస్తున్నట్లు మెలకువ వచ్చింది జగన్మోహన్‌కి. అంటుకుపోయిన కనురెప్పల్ని విప్పుతోంటే



## అక్కినేని మారువేషం


అక్కినేని నాగేశ్వరరావు ఒకసారి కేరళలోని కొట్టార్కళ్ వెళ్లారు. అక్కడ సరదాగా గడ్డం పెంచారు. ఆ పోజులో ఫోటో తీయించుకోవాలని అనుకున్నారు.

అది చిన్న ఊరు కావటంతో ఒకే ఒక్క ఫోటో స్టూడియో ఉంది. కనుక ఆ స్టూడియోకే మాసిన గడ్డం, బనీను, లుంగీతో వెళ్లారు. ఆ ఫోటోగ్రాఫర్ ఈయన్ను పోల్చుకోక, భాష తెలియక సైగలతో, తల అటు తిప్పి ఇటు తిప్పి నానా హైరానాచేసి ఫోటో తీశాడట.

"ఇటువంటి సంఘటనలు అప్పుడప్పుడు జరుగుతుంటే ఎంతో థ్రిల్ ఉంటుంది" అన్నారు అక్కినేని.

సేకరణ: అట్లూరి శరత్‌బాబు (విజయవాడ)

◆◆◆



అతడు : నీ మీద ప్రేమ ఉంది నాకు.
ఆమె : 'ఊఁ' అంది విసుగ్గా.
అతడు : అయితే పెంచుకోమంటావా?
ఆమె : వద్దు.
అతడు : తుంచుకోమంటావా?
ఆమె : వద్దు.
అతడు : ఉంచుకోమంటావా?
ఆమె : నీ ఇష్టం.

జి. ఉమాదేవి (హైదరాబాదు)




## చంద్రమోహన్ శివభక్తి

చంద్రమోహన్ 'రంగులరాట్నం'తో చిత్ర సీమలో ప్రవేశించాడు. వైవిధ్యం గల పాత్రలెన్నిటినో సునాయాసంగా పోషించి నేటికీ చెక్కు చెదరని స్థానాన్ని పొందాడు.

చంద్రమోహన్ శివభక్తుడు. ఎల్లప్పుడూ మెడలో ఆత్మ లింగం వేలాడుతూ గుండెలను స్పృశిస్తూ ఉంటుంది. ఉదయం నిద్ర లేవగానే పూజ చేయకుండా ఏ పనీ చేయడు.

సేకరణ: అట్లూరి శరత్‌బాబు



పెళ్లయిపోయింది. పెళ్లి కొడుకు తల్లి అంది — "మా అబ్బాయికి నోట్లో నాలిక లేదంటే నమ్మండి! పెద్దగా మాట్లాడటం కూడా రాదు."

"మీ రేమీ బాధపడకండి! మా అమ్మాయి కాపురానికి వచ్చిన తర్వాత మీ అబ్బాయికి మాట్లాడే పని పెద్దగా ఉండదులెండి!" ఠక్కున అంది పెళ్లి కూతురు తల్లి.

ఏ. మల్లికార్జునరావు (హైదరాబాదు)

నొప్పి. విచ్చుకుంటున్న రెప్పలగుండా సూర్యకిరణాలు బాకుల్లా దిగబడేసరికి రెండు అరచేతుల్ని కళ్లకి అడ్డుగా ఉంచుకున్నాడతను.

రాత్రి జరిగింది గుర్తొచ్చింది. రాత్రి డాబా పైకిరాని హేమ మీద మళ్లీ కోపం ముంచుకు వచ్చింది. మల్లెలు, గులాబీలు, సంపెంగలు పూవులుగా — విడిన రెక్కలుగా చెల్లాచెదురై గాలికి రెపరెపలాడుతున్నాయి.

సమయం ఏడవుతోంది. ఆఫీసుకి వెళ్లాలని గుర్తుకు రాగానే హడావిడిగా లేచి, మెల్లగా మేడ మెట్లు దిగి కిందకి వచ్చాడు.

హేమ తనను ఓ రకంగా అవమానపరిచిందనేది మాటమాటికి గుర్తొస్తూందతనికి.

"గుడ్మార్నింగ్ డాడీ" ఆరేళ్ల నర్మద నవ్వుతూ చెబుతోంది.

కూతురి కేసి ముభావంగా చూస్తూ "గుడ్మార్నింగ్" అన్నాడు పొడిగా.

హేమ అతని తల్లి గదిలోంచి రావటం చూశాడతను.

మళ్లీ ఒక్కసారిగా విజృంభించిన కోపాన్ని బలవంతంగా అదుపుచేసుకుని బాత్రూమ్‌లోకి దూరాడు.

అతను రెడీ అయిపోయి వచ్చేసరికి డైనింగ్ టేబుల్‌పైన టిఫిన్ పెట్టి హేమ ఎదురుచూస్తోంది.

"టిఫిన్ చేయండి. నేను రాత్రి వచ్చేసరికి" హేమ మాటలను మధ్యలోనే తెంచేశాడతను.

"స్టాపిట్! నేను వినడానికి సిద్ధంగా లేను" కోపంగా అరిచాడతను. విసురుగా టేబుల్‌పైనున్న టిఫిన్ కేరేజీని తీసుకుని గుమ్మం దాటాడు.

స్కూటర్‌ని గేటు దాటిస్తుండగా హేమ ఏదో అనబోతూ అతనికేసి రాబోయింది. నిర్లక్ష్యంగా తల తిప్పేసుకుని స్కూటర్‌ని ముందుకు పోనిచ్చాడతను.

ఆఫీసుకి వెళ్లాడేగానీ మనసంతా చికాగ్గా ఉంది.

"ఏం జగన్! రాత్రంతా నిద్రపోయినట్లు లేవు. మరీ ఇంత ఇదా. పెళ్లయి పదేళ్లయినా" అతన్ని సరదాగా ఆటపట్టించారు. వాళ్లకి సమాధానం ఇవ్వకుండా సీరియస్‌గా అక్కడ్నించి కదిలాడు.

రాత్రి నిద్రలేకపోవటం చేత ఒళ్లు తూలుతోంది.

మధ్యాహ్నం లంచ్ అవర్‌లో కేరేజ్ విప్పుతుండగా ఏదో కాగితం మడతపెట్టి ఉంది అడుగున. తీసి చూశాడు. హేమ రాత కనిపించింది.

అన్నం తినాలనిపించలేదు.

క్యాంటిన్ నుండి బయటికి వచ్చి ఆఫీసు గార్డెన్‌కేసి వెళ్లాడు. క్రోటన్స్ మధ్య చతికిలబడి హేమ రాసిన ఉత్తరం విప్పాడు.

"ప్రియమైన శ్రీవారికి...

"నా మీద కోపంతో ఉత్తరం సాంతం చదవకుండా చింపేయకండి. ప్లీజ్! చదువుతూ నన్నర్థం చేసుకోడానికి ప్రయత్నించండి.

"నేను రాత్రి డాబాపైకి రాలేదన్న కోపంతో మీరు నాతో మాట్లాడరనీ, విసుక్కునీ, కోపంగా టిఫిన్ చేయకుండానే ఆఫీసుకి వెళ్తారని, మీతో పదేళ్లుగా కాపురం చేస్తున్నదాన్ని కాబట్టి, తెలిసి, ఈ ఉత్తరాన్ని రాశాను. మీతో ఎట్లాగూ మాట్లాడే అవకాశం ఇవ్వరు. ఉదయం వ్యవధి ఉండదు కూడా.

"తెల్లవారుజామున మూడున్నర గంటల సమయంలో డాబాపైకి వచ్చాను. నా కోసం నిరీక్షించి మీరు కోపంగా ముసుగుతన్ని పడుకుని ఉన్నారు. మిమ్మల్ని నిద్రలేపలేదు. మీకు మాటిచ్చిన ప్రకారంగానే...

"నేను ఈ పదేళ్ల మన దాంపత్యం గురించి రాయాలనుకున్నాను. కానీ.. పనుల ఒత్తిడి. సమయం చాల్లేదు.

"దిండు కింద నా కోసం రాసిన ఉత్తరం కనిపించింది. తీసి చదివాను ఆ వెన్నెల వెలుగులోనే.

"నిజం చెప్పనా జగన్! చదివిన వెంటనే దుఃఖం పొంగింది. మనసంతా కలతబారింది. నా వ్యక్తిత్వాన్నిగానీ, మనసునుగానీ చూడని మీకు.. నాలో కనిపించిందొక్క 'శరీరం' మాత్రమేనా అనిపించింది.

"ఈ పదేళ్ల కాపురంలో ఏనాడూ నన్నుగా మీరు గుర్తించలేదు. కేవలం మీ శరీరానికి ఉపశమనం కలిగించే ఓ పదార్థంలా చూశారు.

"అప్పుడప్పుడూ జరిగిన సంఘటనల్ని ఈ సందర్భంలో మీకు గుర్తు చేస్తాను. ఒకసారి పెళ్లయిన కొత్తలోనో... నేను మొదటిసారి ప్రెగ్నెంట్‌గా ఉన్నప్పుడో సరిగా గుర్తులేదు. లీలామహల్లోకి ఏదో ఇంగ్లీష్ పిక్చర్‌కి వెళ్లాం. మధ్యలోనే మీరు మూడ్ తెచ్చుకుని నన్ను బలవంతంగా ఇంటికి లాక్కొచ్చారు. ఆ తర్వాత మీ కోరిక తీర్చుకున్నారేగానీ నా ప్రమేయం లేకుండా వీసమెత్తు కూడా నాకు మాట్లాడే అవకాశం లేకుండా చేశారు.

"నా క్కూడా మనసుందనేది మీకు తెలియదా అన్న ఆశ్చర్యం కలుగుతుందొక్కోసారి. ఆ సంఘటన గుర్తుకు వస్తే నా వ్యక్తిత్వం నన్ను హేళన చేసినట్లు అనిపించేది. మనిద్దరి మనసులు కలిసి, తనువులు ఒకటయితేనే సంపూర్ణ దాంపత్యం నా దృష్టిలో.

"ప్రతీ క్షణం మీ ఆకలి తీర్చే 'రెడీమేడ్' వంటకాన్నే అయ్యాను.

"మరోసారి మన పెదబాబు పుట్టాకనుకుంటాను, వాడికప్పుడు సంవత్సరంన్నర కాబోలు అప్పుడిలాగే ఏదో పనిలో ఉన్న నన్ను ఆఫీసు నుండి వస్తూనే లాక్కెళ్లి వాంఛ తీర్చుకుంటున్నారు. నిద్ర

నుండి లేచిన బాబు మనల్ని చూసి భయపడి కెవ్వుమన్నాడు. మిమ్మల్ని తప్పుకోమని ఎంత బతిమిలాడినా లాభం లేకపోయింది.

"ఆనక విజయగర్వంతో మీరేమన్నారూ...

"చంటి వెధవ నిన్ను చంపేస్తున్నాననుకున్నాడు కాబోలు' అంటూ మీ మగతనం గొప్పతనాన్ని కళ్లలో ప్రతిఫలింపచేశారు.

"ఆ తర్వాత మీరు చాలాసార్లు పిల్లలు పెద్దవుతున్నా, వారికి అయిదారు సంవత్సరాలు వస్తున్నా వాళ్ల ముందే మీ శృంగార ప్రవర్తన నాలో ఒక్కోసారి జుగుప్సని కలిగించేది.

"చిన్నపిల్లల ముందు మీరు శృంగార జీవితాన్ని అనుభవించాలనుకోవటం — పైశాచిక ఆనందం పొందటం అది వారి భావి జీవితాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో మీరేనాడూ ఆలోచించలేదు.

"మీకు కేవలం నా శరీరమే కావాలని నాకు పూర్తిగా తెలిసినా ఏనాడూ మీరడిగింది కాదనలేదు. ప్రతీ క్షణం మిమ్మల్ని మార్చాలనే ప్రయత్నించాను.

"మీ దృష్టిలో శృంగారం అంటే ఏమిటసలు?

"మనసుకి ఏమీ సంబంధం లేదంటారా?

"మీరు నాతో ఎంజాయ్ చేయలేరు కానీ ప్రతి క్షణం మీతో నేను శృంగారాన్ని అనుభవించగలను.

"నిన్న ఉదయం మీరు వంట గదిలోకి వచ్చారు. 'హేపీ ఆన్వర్సరీ' అంటూ మీ ముఖంలోకి చూశాను. అలాగే మీ రెండు చేతుల్తో నా ముఖాన్ని దగ్గరగా లాక్కుని నా పెదాల్ని ముద్దాడారు. పిల్లలు చూస్తున్నారని నేనే వారించాను.

"అదొక గొప్ప శృంగార రసం నా దృష్టిలో. ప్రేమతో నన్నుదగ్గరగా తీసుకున్నారన్న ఊహే నాలో అంతర్లీనంగా మధురానుభూతిని కలిగిస్తుంది.

"ఎప్పుడయినా మీరు పొరపాటున నా శరీరాన్ని కాకుండా, నేను చేసిన వంటల్ని మెచ్చుకున్నప్పుడు హిమాలయాల్ని అధిరోహించినట్లు గర్వంగా ఫీలయ్యేదాన్ని.

"మీ ప్రతీ చేష్టలో, కనుసైగలో శృంగారాన్ని చవిచూశాను. నాలా మీరెంచేత మానసికానుభూతికి లోనుకారనేది నా ప్రశ్న!

"జీవితం నవరసభరితం. మీ నవ్వులో, స్పర్శలో, నడకలో, గాంభీర్యంలో, ప్రతీ కదలికలో గొప్ప శృంగారం ఉందనుకుంటాను.

"జీవితసారమంతా శరీరాల కలయికే అనుకుంటారు మీరు. మనం జీవించేది సమాజానికి అతీతంగా కాదు. ఈ సభ్యసమాజంలో కేవలం శారీరక ఆనందమే రాబట్టాలనుకోవడం అవివేకం.

"అప్పుడప్పుడూ పనుల్లో ఉన్నప్పుడు మీ కోరిక వెలిబుచ్చే సాంకేతికాల్ని తిరస్కరిస్తున్నందుకు నా మీద మీకు కోపం రావటం పరిపాటే.

"రాత్రి మీరెంతోసేపు నా కోసం వేచి చూసుంటారు. నేనెందుకని రాలేదో మీకవసరం లేదు. కిందకి రావచ్చుకదా మీరు.

"రారని తెలుసు. వస్తే మీ 'ఇగో' దెబ్బతింటుంది.

"మీరు భోంచేసి వెళ్లిన కాసేపటికే మీ కిష్టమయిన రీతిలో కిళ్లీలను కట్టి, మేడమీదికి రాబోతున్నాను.

"మీ అమ్మగారు ఒక్కసారిగా కేకేశారు, ఆయాసంతో. గబగబ వెళ్లి చూశాను. అత్తయ్య ఆస్తమాతో తీవ్రంగా బాధపడుతున్నారు.

"ఊపిరి అందటం కష్టంగా ఉంది. నన్ను దగ్గరే ఉండమన్నారు. ఆమెకు ఉపచర్యలు చేస్తూ, మందులు మింగిస్తూ కూర్చున్నాను. అత్తయ్య గురించి మీకు చెప్పాలనుకున్నాను. కానీ చెప్పలేకపోయాను.

"ఈ పెళ్లి రోజున మీ మనసు పాడుచేయాలనిపించలేదు. ఆ రాత్రికి అత్తయ్య దగ్గర ఉండి, చూసుకుంటే పర్వాలేదనిపించింది.

"నా కోసం మీరు నిరీక్షించడంలో ఒక మధురమైన బాధ ఉంది. కనీసం దాన్నయినా మీరు అనుభవిస్తారనిపించింది.

"అత్తయ్య తెల్లవారు జామున మూడున్నర ప్రాంతంలో మగతగా కళ్లు మూసుకున్నారు. అప్పుడే మీరెలాగూ నిద్రపోయి ఉంటారని తెలిసినా వెన్నెల వెలుగులో, కొబ్బరాకు నీడల్లో మీ ముఖాన్ని ఒక్కసారి చూడాలనిపించి వచ్చాను. కానీ ఏం లాభం?! మీరు ముసుగు తన్నారు.

"నాతో చిరునవ్వులో, ఓరచూపులో, స్పర్శలో అనుభూతి చెందండి. శృంగారం అనుభవించాలేగానీ క్షణ క్షణం ఉంది.

"మీ — హేమ"

హేమ ఉత్తరం చదివిన జగన్మోహన్‌లో సన్నటి బాధ. కన్నీటి పొర ఉత్తరం చివర్లో అక్షరాల్ని అలికేసింది.

ఎందుకో సిగ్గుగా తోచింది. హేమ వ్యక్తిత్వం ముందు తన పైశాచిక శృంగారం మరుగుజ్జుగా మారి... వెక్కిరించినట్లు అనిపించిందతనికి.

◆


## సప్తపది

కమ్మవారు మీ స్థోమత, అభిరుచికి తగు దేశ విదేశ వివాహ సంబంధములకు సంప్రదించండి. Also for family Counselling.

"సప్తపది", 5—36 బస్‌డిపో ప్రక్కన,
దిల్‌సుక్‌నగర్, హైద్రాబాదు —500 060.
ఫోన్ 040—876990 ★

అన్నపూర్ణ సినిమాహాలు, వీరంకిలాకు 521 250 కృష్ణాజిల్లా. ఫోన్ 0867682 — 266.




గుళ్లోనుంచి అప్పుడే బయటికి వచ్చారు. ఓ పల్లెటూరి దంపతులు.

"ఏమే రంగీ! దేవుడి కేమని దణ్ణం పెట్టుకున్నావే?"

"ఏడాది తిరక్కుండానే నేను తల్లిని కావాలని మొక్కుకున్నాను, మావా!"

"అదేందే! ఆ నోటితోనే నేను తండ్రిని కావాలని కూడా మొక్కుకుంటే నీ సొమ్మేం పోయిందే?"

వి. మల్లికార్జునరావు (హైదరాబాదు)

◆◆



## జ్యోతిషం నిజమైంది!

నాటి మేటితార దేవిక. చిన్నతనంలో నాయనమ్మ సంరక్షణలో పెరిగింది. ఆమెకు చేతులు చూసే వారంటే ఎంతో అభిమానం.

"ఈ పిల్లకు గురువు ఉండాల్సిన స్థానంలో లేడు. అందుచేత చదువు సరిగ్గా రాదు. కళ విషయంలో ఈ పిల్ల అభివృద్ధిలోకి వచ్చే సూచనలు ఎన్నో ఉన్నాయి." అని వారు చెప్పగానే ఎంతో సంబరపడేది.

అలా నాయనమ్మ ప్రోత్సాహంతో దేవికకు వేషాలు లభించి జ్యోతిష్కుల వాక్కు నిజం చేసింది.

సేకరణ: అట్లూరి శరత్‌బాబు